## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు** మండల రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : **9963361675**



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 269 | కర్నూలు | సోమవారం, 12 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : **9963361675**


# ఎన్ని కేసులు పెట్టుకున్నా వెనక్కి తగ్గేదేలే : నారా లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**


టీడీపీ నాయకులు , కార్యకర్తలపై ఎన్నికేసులు పెట్టినే తగ్గేదేలేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఇబ్బందులు పెట్టిన అధికారుల పేర్లను రెడ్‌బుక్‌లో రాశానని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పలాస నియోజకవర్గంలో నిర్వహించిన శంఖారావంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో ఉత్తరాంధ్రను జాబ్ క్యాపిటల్‌గా చేస్తే వైసీపీ గంజాయి క్యాపిటల్‌గా చేసిందని ఆరోపించారు.విశాఖ జిల్లాలో వైసీపీ నేతల వేధింపులతో అధికారుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 23 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని ప్రకటించి, ఎన్నికల ముందు 6వేల పోస్టులతో డీఎస్సీ ప్రకటించడంపై మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఏటా డీఎస్సీని వేస్తామని ప్రకటించారు. గడిచిన ఐదేండ్లలో జగన్ ప్రభుత్వం కరెంటు ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు పెంచారని ఆరోపించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకొంటామని లోకేష్ వెల్లడించారు.




# పొత్తులపై జనసేన కార్యకర్తలకు పవన్‌కల్యాణ్ కీలక సూచనలు

**అమరావతి, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

ఏపీలో త్వరలో జరుగబోయే ఎన్నికల్లో పొత్తుల పై త్వరలోనే స్పష్టత వస్తుందని, అప్పటి వరకు జనసేన కార్యకర్తలు పార్టీ విధానాలకు భిన్నంగా మాట్లాడవద్దని పవన్‌కల్యాణ్ సూచించారు. జనహితం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి జనసేన ప్రథమ ప్రాధాన్యమని ఆయన మరోసారి గుర్తుచేశారు. త్వరలో పొత్తులపై స్పష్టం వస్తుందని ఆయన వెల్లడించారు.ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారని, ఈ సమయంలో పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే పొత్తు ను చేసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. పొత్తులపై భిన్నంగా వ్యాఖ్యలు చేసేవారి నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. పొత్తులపై సందేహాలుంటే నా రాజకీయ కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని కోరారు.



# ఢిల్లీకి దారి బంద్!

- డిమాండ్ల సాధన కోసం రేపు రైతన్నల 'ఢిల్లీ చలో' మార్చ్
- పాల్గొననున్న 200కుపైగా రైతు సంఘాలు
- ఢిల్లీ సరిహద్దుల్లో బారికేడ్లు ఏర్పాటు
- హర్యానా ప్రభుత్వం కఠిన చర్యలు
- 144 సెక్షన్.. ఇంటర్నెట్‌పై నిషేధం విధింపు

**న్యూఢిల్లీ/చండీగఢ్, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

అన్నదాతలు మరోసారి పోరుబాట పట్టారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు దాదాపు 200కు పైగా రైతు సంఘాలు ఈ నెల 13న(మంగళవారం) 'ఢిల్లీ చలో' మార్చ్ నిర్వహించతలపెట్టాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా అధికారులు సరిహద్దుల్లో అధిక బలగాలను మోహరించారు. సింఘూ, ఘాజీపూర్, టిక్రి సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. రైతులతో కూడిన వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశించకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.రైతుల వాహనాలు పంక్చర్ అయ్యేలా పలు చోట్ల ఇనుప మేకులు కూడా ఏర్పాటు చేశారు. హర్యానా-ఢిల్లీ, యూపీ-ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతా ఏర్పాట్లను ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా ఆదివారం పరిశీలించారు.

**హర్యానా-పంజాబ్ సరిహద్దు మూసివేత**

మరోవైపు హర్యానాలోని ఖట్టర్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. రైతులను నిలువరించేందుకు పోలీసు, సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించింది. పంజాబ్ నుంచి రాష్ట్రంలోకి రైతులు ప్రవేశించకుండా సరిహద్దుల్లో సిమెంట్ బారికేడ్లు,



ఇనుప కంచెలను సిద్ధం చేసింది. కొన్ని చోట్ల రోడ్లపై కొంత మంది ఇనుప మేకులను డ్రిల్లింగ్ చేస్తుండటం కనిపించిందని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. వాహనాలను అంబాలా నుంచి ఢిల్లీ వైపు వెళ్లనీయకుండా శంభు వద్ద హర్యానా-పంజాబ్ సరిహద్దును మూసివేశారు. ఆదివారం నుంచి మంగళవారం రాత్రి వరకు అంబాలా, కురుక్షేత్ర సహా ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎంఎస్ సేవలపై ఆంక్షలు విధించారు. చాలా జిల్లాల్లో 144 సెక్షన్ విధించింది. ఢిల్లీకి సమీపంగా ఉండే సరిహద్దు సోనిపట్‌లో సీసాలు, ఇతర డబ్బాల్లో ఇంధనం నింపవద్దని ఆయిల్ బంకుల యాజమానులకు జిల్లా యంత్రాంగం సూచించింది. ట్రాకర్లకు ఇంధన ఫిల్లింగ్‌ను 10 లీటర్ల వరకే పరిమితం చేసింది.

**నేడు రైతు నేతలతో కేంద్రం చర్చలు**

రైతు సంఘాల చలో ఢిల్లీ మార్చ్ నేపథ్యంలో కేంద్రం రైతు నేతలను చర్చలకు ఆహ్వానించింది. సంయుక్త కిసాన్ మోర్చా(నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపించేందుకు కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా, నిత్యానంద్ రాయ్ సోమవారం చండీగఢ్ రానున్నారని రైతుల నేత శర్వాన్ సింగ్ పంధేర్ పేర్కొన్నారు. మరోవైపు రైతులతో చర్చించాలని పంజాబ్ సీఎం మాన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంజాబ్, ఇండియా మధ్య సరిహద్దు నిర్మించొద్దని కేంద్రాన్ని కోరారు.

# డిమాండ్లు పరిష్కరించాలంటూ 14 నుంచి ఏపీలో ఉద్యోగుల ఆందోళన బాట

**అమరావతి , ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



ఏపీలోని ఉద్యోగులు ఆందోళన బాట పట్టనున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ గత కొన్ని నెలలుగా ప్రభుత్వంపై ఉద్యోగ సంఘాలు ఒత్తిళ్లు చేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి సరైనా స్పందన లేకపోవడంతో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి. ఏపీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలోని 104 ఉద్యోగ సంఘాల నాయకులు ఆదివారం భేటి అయి ఉద్యమ శంఖారావం పోస్టర్ ను విడుదల చేశారు. ఉద్యోగ సంఘం నాయకుడు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 14న నల్లబ్యాడ్జీలు ధరించి వినతిపత్రాలు ఇస్తామని, 15,16వ తేదీల్లో భోజన విరామ సమయంలో పాఠశాలల్లో నిరసన, 17న మండల కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు, ఈనెల 20న కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు అన్ని జిల్లాలో పర్యటన, 27న చలో విజయవాడ చేపడతామని ప్రకటించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే ఏ క్షణమైనా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

# 60 రోజుల పాలన అటెన్షన్.. డైవర్షన్.. హైదరాబాద్ ప్రగతికి కాంగ్రెస్ సర్కార్ అడ్డు

- ఫార్మాసిటీ రద్దు చేసి.. మెట్రో విస్తరణ ఆపి ప్రగతికి ప్రభుత్వం అడ్డు
- అభివృద్ధి దెబ్బ తింటే.. రాష్ట్రానికి రాబడి, రెవెన్యూ తగ్గే ప్రమాదం
- భారీ ప్రాజెక్టులను రద్దు చేస్తే తీవ్ర నష్టం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్లతో సమావేశం

**సిటీబ్యూరో, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

రాజకీయ దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 60 రోజుల కాంగ్రెస్ పార్టీ పరిపాలన అంతా అయోమయంగా ఉన్నదని విమర్శించారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై దృష్టి పెట్టకుండా, కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించే అటెన్షన్ డైవర్షన్ ప్రయత్నాలను ప్రజలు ఎక్కువ రోజులు నమ్మరని కేటీఆర్ అన్నారు. ఫార్మా సిటీ, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి దెబ్బతినే అవకాశమున్నదన్నారు.అభివృద్ధి దెబ్బ తింటే. రాష్ట్రానికి రాబడి, రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందన్నారు. పదేండ్లలో ప్రతి రోజూ పార్టీ కార్పొరేటర్లు ప్రజల్లోకి వెళ్లి.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలుఅమలయ్యేలా చూశారని కేటీఆర్ అన్నారు. ప్రతి ఒక్క కార్పొరేటర్, పార్టీ శ్రేణులు చేసిన కృషితోనే హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయగలిగిందన్నారు. ఎమ్మెల్యే టికెట్లు ఆశించి రాజకీయ కారణాలతో అవకాశం రాకున్నా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశారని కేటీఆర్ కొనియాడారు. జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం ఉన్న విస్తృత అధికారాలను ఉపయోగించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను ఎదుర్కొనే ప్రయత్నం చేయాలన్నారు. ప్రజలచేత ఎన్నికైన కార్పొరేటర్లు తమకున్న అధికారాలను ఉపయోగించుకోవాలని సూచించారు.


## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..

అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,

అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :

రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో 9963361675

# విద్యార్థులు క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలి

- సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ



**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే క్రీడలకు మించిన సాధనం లేదని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అభిప్రాయపడ్డారు. స్థానిక కిడ్స్ వరల్డ్ లో ఏర్పాటు చేసిన సిలంభం మార్షల్ ఆర్ట్స్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ ప్రాచీన క్రీడ ఆయన సిలంబం క్రీడ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సిలంబం లాంటి మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం వల్ల శరీరానికి పూర్తి స్థాయి వ్యాయామం లభించి ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ఈ క్రీడా సాధన ద్వారా దేహదారుఢ్యం, శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ వంటి అలవాట్లు మెరుగుపడుతాయని వివరించారు. ప్రతి ఒక్కరు గురువులను గౌరవించాలని తద్వారా తల్లిదండ్రులను గౌరవించే తత్వం అలవడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘం ప్రతినిధులు రామాంజనేయులు, కొండేపోగు సుంకన్న, జిల్లా సిలంబం క్రీడా కార్యదర్శి రాఘవేంద్ర , గౌస్ పాల్గొన్నారు.


# నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఆదివారం ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో కోసిగి సీఐ ప్రసాద్ పర్యవేక్షణలో ఎస్ఐ మహేష్ కుమార్ పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ శివారుల్లో కొండలలోని నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 800 లీటర్ల నాటుసారా బెల్లం ఊటను ధ్వంసం చేసి 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలలో నాటుసారా తయారీ చేసినా, అమ్మినా, కలిగి ఉన్నా అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దిశా పోలీసు స్టేషన్ నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జె.బాబు ప్రసాద్



**కర్నూలు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర):**

ఇదివరకు పని చేస్తున్న దిశా పోలీసుస్టేషన్ పూర్వపు డిఎస్పీ ఐ. సుధాకర్ రెడ్డి చిత్తూరు జిల్లా దిశా పోలీసుస్టేషన్ కు బదిలీ కావడం జరిగింది. డిఎస్పీ జె. బాబు ప్రసాద్ గురించి సీఐగా కర్నూలు టు టౌన్ పోలీసు స్టేషన్, ఆత్మకూరు పోలీసుస్టేషన్, కర్నూలు స్పెషల్ బ్రాంచ్ , కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లలో పని చేశారు. డిఎస్పీగా కర్నూలు స్పెషల్ బ్రాంచ్, నెల్లూరు జిల్లా గుడూరు పోలీసుస్టేషన్, చిత్తూరు జిల్లా దిశా పోలీసు స్టేషన్ లలో పని చేశారు. చిత్తూరు జిల్లా దిశా పోలీసు స్టేషన్ డిఎస్పీగా పని చేస్తూ ఇటీవల జరిగిన డిఎస్పీల బదిలలో కర్నూలు జిల్లా దిశా పోలీసు స్టేషన్ గా డిఎస్పీగా రావడం జరిగింది. ప్రతి ఒక్క మహిళ భద్రత, రక్షణకు దిశా యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, దిశా యాప్ డౌన్ లోడ్ చేసుకున్న మహిళలకు దిశ పోలీస్ స్టేషన్ అండగా ఉంటుందని, మహిళలపై నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా దిశా పోలీసుస్టేషన్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ తెలిపారు.

# క్రికెట్ లో కర్నూలు ఖ్యాతిని ఇనుమడింపజేయాలి





- కెపిఎస్ క్రికెట్ లీగ్ విజేత కొత్తపేట జట్టు
- కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష

**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

క్రికెట్ క్రీడకు మంచి ఆదరణ ఉందని క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయిలో కర్నూలు ఖ్యాతిని ఇనుమడింపజేసేందుకు ఆస్కారం ఉంటుందని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎగ్జిబిషన్ క్రీడా మైదానంలో కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో వన్డే క్రికెట్ లీగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమానికి కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష ముఖ్యఅతిధిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారాలును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు క్రికెట్ లో అంతర్జాతీయ స్థాయిలో కర్నూలు క్రీడాకారులు రాణించేందుకు అవకాశాలు తక్కువగా ఉండేవని నేడు మన జిల్లాకు చెందిన అంజలి శర్వాణి భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం జిల్లాకే గర్వకారణం అన్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారిణి ఎంతో మంది క్రీడాకారులకు ఆదర్శం అన్నారు. భవిష్యత్ లో జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ క్రికెట్ లో రాణించి మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష విజేత కొత్తపేట జట్టుకు రూ. 5 వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీ, రన్నర్స్ ఖడక్ పురా జట్టుకు రూ. 3 వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు హరినాథ్ గౌడ్, డాక్టర్ మధు రాఘవేంద్ర, ప్రేమ్, భార్గవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు చెప్పాడు నేడు ఇచ్చాడు

- వైసీపీ యువనేత ప్రదీప్ చే క్రికెట్ కిట్టు పంపిణీ



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామానికి చెందిన క్రీడాకారులకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ఆర్సిపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డిని క్రికెట్ కట్టును పంపిణీ చేశారు. ఎంపిటిసి గోవిందు, వైసీపీ బోయ అల్లయ్య, చిన్న భీమరాయుడు శేఖర్, సమక్షంలో ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా క్రీఢా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాణించాలని హితవు పలికారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించదని తెలిపారు.

# శ్రీ మడివాల మాచయ్యస్వామి దేవాలయం కోసం స్థలం విరాళం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలో రజకుల (చాకలి) ఆరాధ్య దైవం శ్రీ మడివాల మాచయ్యస్వామి దేవాలయం నిర్మాణం కొరకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి బావమరిది టీడీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి ఆదివారం స్థలం విరాళంగా అందజేశారు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లను రజక సంఘం పెద్దలకు మధుసూదన్ రెడ్డి అందజేశారు. రాబోయే ఎన్నికల్లో తిక్కారెడ్డిని ఎమ్మెల్యేగా దీవించాలని రజకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వీఆర్వో కృష్ణమూర్తి, చాకలి హనుమంతు, వీరేష్, శేఖర్, రంగస్వామి, మడివేలు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

**బాబు సురిటీ భవిష్యత్తు గ్యారెంటీ..**

కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలని లో బాబు శ్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కాలని లో సమస్యలు తెలుసుకుంటూ చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న పాణ్య%శీ% మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి శ్రీమతి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,19 వ వార్డ్ ఇంచార్జి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,రామక్రిష్ణ రెడ్డి,తిక్కన్న,కరిశ్, ప్రణీత్ రెడ్డి,వీరేశ్,నాగ భూషణం,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



సమాచార హక్కు చట్టం 2005ను పకడ్బందీగా అమలు చేయాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ నాయకులు చంద్ర మోహన్, మట్టా ప్రసాద్, ఎస్వీ కృష్ణ, జెడీ చంద్రకళ డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలులో నిర్వహించిన జిల్లాస్థాయి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన ప్రతి పనిని ప్రజలు తెలుసుకునేందుకు ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు అమలు విధానాన్ని ఖర్చుల వివరాలను పారదర్శకతో సమాచార హక్కు చట్టం చూస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1)ప్రకారం పౌరులు ధరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలని ధరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని, వ్యక్తి ప్రాణానికి లేదా స్వచ్ఛకు సంబంధించినట్లైతే ధరఖాస్తు అందిన 48 గంటల్లోపు సమాచారం ఇవ్వాలన్నారు. చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో లేవన్నారు. కొన్ని చోట్ల ఉన్నప్పటికీ అసంపూర్తిగానే ఉన్నాయని దీంతో ధరఖాస్తుదారులు ఎవరికి ధరఖాస్తు చేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నూతన కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షులుగా గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన పెద్ద ఎల్లప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దకడబూరు గ్రామానికి చెందిన బొగ్గుల తిక్కన్నను, 28 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా నియమించారు. మాపై నమ్మకంతో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా తమను నియమించినందుకు జైనుపోగు పెద్ద ఎల్లప్ప, బొగ్గుల తిక్కన్నలు అలాగే కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు మంచి చేసేందుకు ఎప్పుడూ ముందుంటాం

**టిడిపి ఇంచార్జి టి.జి భరత్**



**కర్నూలు, ఫిబ్రవరి 11(శ్రీచక్ర):**

కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని బుధవారపేట ఆర్చ్ వద్ద ఆదరణ డేకేర్ సెంటర్ ఆధ్వర్యంలో పేద మహిళలు, వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పుట్టి, పెరిగిన కర్నూలు ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. కులం, మతం చూడకుండా అందరికీ తాము మేలు చేస్తామన్నారు. ఈ ఐదేళ్ల పాలన ఎలా ఉందో అందరూ చూశారని.. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వీధుల్లో ప్రజల ఇబ్బందులు తీర్చడంతో పాటు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. హంద్రీ నదిలో పూడికతో పాటు గడ్డి విపరీతంగా పెరిగిపోయిందన్నారు. వరద వస్తే ప్రజల ఇళ్లల్లోకి నీరు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ప్రజల కోసం పనిచేయడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఆదరణ డేకేర్ సెంటర్ నిర్వాహకులకు ఎప్పటికీ తమ సహకారం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు రామాంజనేయులు, అబ్బాస్, ముంతాజ్, నరేంద్ర, ఆదరణ డేకేర్ సెంటర్ అధ్యక్షులు రంజిత్, టిడిపి బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
సోమవారం । ఫిబ్రవరి । 12 । 2024
Monday । 12 । February । 2024
email: sreechakratelugu@gmail.com



# వైసీపీ పాలనకు ఆకర్షితులైన వేంపల్లె సురేంద్రనాథరెడ్డి పార్టీలో చేరిక





### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

వైసీపీ పాలనకు ఆకర్షితులైన వేంపల్లె సురేంద్రనాథరెడ్డి పార్టీలో చేరారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో వేంపల్లె సురేంద్రనాథరెడ్డి ఆయన అనుచరులు దాదాపు 300 కుటుంబాలతో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రయోజనకరంగా వుందన్నారు. ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ సంక్షేమ పాలనతో పాటు ప్రొద్దుటూరు లో ఆయన బాటలోనే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివృద్ధి, ప్రజా సేవ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ను, ప్రొద్దుటూరు లో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని మూడో సారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన పట్ల, వైసీపీ హయాంలో పేదలకు అండగా నిలిచిన తీరు, నియోజకవర్గ వ్యాప్తంగా తాను చేసిన అభివృద్ధి పట్ల ఆకర్షితులైన వేంపల్లె సురేంద్రనాథరెడ్డి పార్టీ లో చేరడం శుభపరిణామమన్నారు కొత్తపల్లి పంచాయతీ లో సూరి స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, ప్రజలతో మమేకమైన వ్యక్తి అని, మాజీ ఎమ్మెల్యే, దివంగత ఎం. వి. రమణారెడ్డి కి స్వయానా బావమరిది అయిన ఈయన చేరికతో వైసీపీ బలం కొత్తపల్లి పంచాయతీలో రెట్టింపైందన్నారు. ఆయన చేరికకు ప్రధాన భూమిక పోషించిన వైసీపీ సీనియర్ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. టిడిపి వారు తమ వైసీపీ నాయకులను, కౌన్సిలర్లను ధనాశ చూపి పార్టీలోకి ఆహ్వానిస్తే, వైసీపీ లోకి మాత్రం స్వచ్ఛందంగా చేరికలు జరగడం వైసీపీ పాలనా దక్షతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, శివాలయం పాలకమండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘు రామిరెడ్డి, వైసీపీ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి, కల్లూరు నాగేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, వరికూటి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో ప్రచారం మొదలుపెట్టిన వైసిపి అసమ్మతి నేతలు




**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

వైసీపీలో అసమతి సెగలు తారాస్థాయికి చేరాయి. మాకు అంటే కాదు... మాకే అంటూ టికెట్ తమకు తామే వెళ్ళడించుకుంటున్నారు. మూడోసారి ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసిపి టికెట్ తనకే దక్కిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించి, ఈనెల 15వ తేదీన ప్రచారం ప్రారంభిస్తున్న నేపథ్యంలో, ఆయన అసమ్మతి వర్గమైన కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మునిసిపల్ వార్డు కౌన్సిలర్లు ఇర్ఫాన్, వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, పలువురు వైసిపి నాయకులు అభ్యర్థి టికెట్ విషయంలో తిరుగుబావుట ఎగురవేసిన విషయం విధితమే. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీ నందు అసమ్మతి నేతలు వైసిపి ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా వివేకానంద నగర్ కు విచ్చేసిన అసమ్మతి నేతలకు అక్కడి ప్రజలు పూల వర్షం కురిపిస్తూ, బాణాసంచా పేలుస్తూ, గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారికి అందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనిరెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాచమల్లు అవినీతిపరుడు అని, అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకొని తమ పంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకున్నారని, తాను గెలిపించుకున్న 17 మంది వార్డు మెంబర్ లలో దాదాపు 11 మంది వార్డ్ మెంబర్లకు కొనుగోలు చేసి పంచాయతీ అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తాము ఎమ్మెల్యే అభ్యర్థిగా రాచమల్లు అభ్యర్థిత్వాన్ని తిరస్కరిస్తున్నామని, అధిష్టానం ఆలోచన చేసి గెలుపు గుర్రానికి టికెట్ ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే రాచమల్లు ను ఎమ్మెల్యే అభ్యర్థిగా తాము అంగీకరించబోమని, తనకు సీటు కేటాయిస్తే దాదాపు 30 వేల ఓట్ల మెజారిటీతో ప్రొద్దుటూరు వైసీపీ స్థానాన్ని కైవసం చేసుకొని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తానని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, తాము వైసీపీ రెబెల్ అభ్యర్థులము కాదని, ఎంపీ అవినాష్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ, రానున్న ఎన్నికలలో ఆయన గెలుపు కోసం శాయశక్తులా పోరాడతామని, రాష్ట్రంలో తిరిగి వైసీపీ అధికారంలోకి రానున్నదని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన చల్లా రాజగోపాల్ యాదవ్



**పొద్దుటూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ సూచించారు. ప్రొద్దుటూరులో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంటును ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని స్కాలర్స్ హైస్కూల్ నందు మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. జీవన జ్యోతి స్కూల్ కు చెందిన గండి ఆంజనేయులు, ఉషోదయ హైస్కూల్ రామచంద్రుడు ఆధ్వర్యంలో జరిగే ఈ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చల్లా రాజగోపాల్ యాదవ్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించి మాట్లాడుతూ 8,9,10 తరగతుల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందకరమన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ క్రీడల్లో పాల్గొన్న దాదాపు 300 మంది విద్యార్థులకు చల్లా రాజగోపాల్ యాదవ్ భోజన సదుపాయాన్ని అందజేశారు.

## కుక్కల నుండి కాపాడండి మహా ప్రభో

**డోన్, ఫిబ్రవరి 11(శ్రీచక్ర) :**

నంద్యాల జిల్లా డోన్ పట్టణ మున్సి పాలిటీ పరిధి లోని కుక్కల కాటుకు బాధితులు రోజురోజుకి పెరుగు తున్నారు. రాత్రి సమయాల్లో వీధుల్లో బయటికి రావాలంటే భయం విధుల్లో తిరిగేందుకు పిల్లలు, పెద్దలు, వృద్ధు లు, మహిళలు భయపడుతున్నా రు. అధికారులు మాత్రం చెర్యలు తీసుకోవడం లేదు. దీనిపై మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ స్పందించారు. మున్సిపల్ పరిధిలో వీధి కుక్కలను పట్టించాలని చేర్చమన్నారు. త్వరగా కుక్కల నియంత్రణ కు చర్యాలు తీసుకొని కుంటామని అన్నారు.



## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**కల్లూరు, అర్బన్, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ కాలని లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కాలని లో సమస్యలు తెలుసుకుంటూ చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి శ్రీమతి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,19 వ వార్డ్ ఇంచార్జి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,రామక్రిష్ణ రెడ్డి,తిక్కన్న,కరిశ్, ప్రణీత్ రెడ్డి,వీరేశ్,నాగ భూషణం,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు



### ఓపెన్ టోర్నమెంట్

**రాజంపేట, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం మన్నూరు ఇండోర్ అకాడమీ లోఈ రోజు ప్రారంభమయిన అన్నమయ్య జిల్లా ఓపెన్ టోర్నమెంట్ బ్రేకింగ్ బ్యాడ్మింటన్ వారి 3 వ వార్షికోత్సవం సందర్భంగా ఓపెన్ టోర్నమెంట్ జరిగింది. కమిటి సభ్యులు కోరికమేరకు ముఖ్య అతిధిగా రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారు పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు మెదటి బహుమతి 8,000?,రెండవ బహుమతి 5,000? , మూడవ బహుమతి 3,000?, నాల్గవ బహుమతి 2,000? ప్రకటించి అందరికీ భోజన వసతి కల్పించడమైనది. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, కడిమెళ్ల శ్రీనివాసరాజు, పివిఆర్ కుమార్, పత్తి నారాయణ, చిట్టే బాస్కర్, మౌల, కమిటి సభ్యులు వినోద్ కుమార్, షేక్ ముభారక్ మరియు క్రీడాకారులు రాఘవ, శంకరయ్య, నరేష్, బాలాజి, సతీష్, రవి, కిషోర్, రఘునాథ్, శ్రీకాంత్, రమణ, జాఫర్, అలీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ ఢీకొన్న కారు వ్యక్తి మృతి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డులో 67వ జాతీయ రహదారి మీద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన సంఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ప్రొద్దుటూరు కోట వీధికి చెందిన నిప్పని సాయి లక్ష్మీనాదరావ్ (40) ప్రొద్దుటూరు నుండి కడపకు వెళుతున్న క్రమంలో మైదుకూరు వద్ద కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ సమీపంలో వెనక నుండి వచ్చిన కారు ఢీకొట్టడంతో సుమారు 150 మీటర్లు దూరంలో పడడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు.



మృతుడు సాయి లక్ష్మీ నాదరావ్ వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. ఈ మధ్యనే ఆరు నెలల క్రితం వివాహం అయినట్లు సమాచారం. మృతుడి తండ్రి చిన్న వయసులోనే చనిపోవడంతో తన సోదరుడు ప్రొద్దుటూరు ఈనాడు రిపోర్టర్ శ్రీనివాసులు ఇద్దరూ చాలా అన్యోన్యంగా రామలక్ష్మణుల వలె జీవించడంతో తమ్ముడి మరణంతో విలవిలలాడుతున్నాడు. మైదుకూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

## ఏ ఎన్ కండ్రికలో పోలేరమ్మ పొంగళ్ళు.

- ప్రజలకు ఎలాంటి అంటురోగాలు రాకూడదు.



**సంగం, ఫిబ్రవరి.11(శ్రీచక్ర) :**

సంగం పంచాయతీ పరిధిలోని మజీర గ్రామమైన అమరపు నాయుడు కండ్రికలోని పోలేరమ్మ గ్రామ దేవతకు గ్రామస్తులంతా పొంగళ్ళు ఏర్పాటు చేశారు. అదే విధంగా మూడు వారాలు పాటు సద్ది పోసి పిల్లల కూడా ఆరోగ్యవంతులుగా ఉండాలని గ్రామస్తులు కోరుకోవటం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులంతా పాల్గొని తీర్థ ప్రసాదాలు తయారుచేసి ప్రత్యేక పూజలను ఏర్పాటు చేయటం జరిగింది. ముందుగా పోలేరమ్మ చెట్టును అలంకరించి మంగళ వాయిద్యాల మధ్య అమ్మవారిని గ్రామస్థలంతా ఊరేగింపు కూడా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు అయిన బాణా శ్రీనివాసులు రెడ్డి. అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన చుట్టుపక్కల గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

## అయోధ్య శ్రీరాముని దర్శించుకున్న ఉదయగిరి ప్రాంత వాసులు

**ఉదయగిరి,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



ఉదయగిరి నియోజకవర్గం లోని పలు గ్రామాల ప్రజలు అయో ధ్య లోని నూతనంగా నిర్మించిన శ్రీరాముని దర్శించుకుంటకు తరలి వెళ్లారు. వరికుంటపాడు, ఉదయగి రి మండలాలకు చెందిన యర్రంరె డ్డిపల్లి గ్రామం నుండి యర్రగుంట్ల చెన్న కృష్ణయ్య, గండిపాలెం నుండి పందేళ్ళ తిరుపతయ్య, తోటలచెరు వుపల్లి నుండి పగడాల రమణయ్య ఉదయగిరి నుండి గెట్టి బోన దుర్గయ్య ,కొట్టాలపల్లి నుండి దారపునేని కేశవ నారాయణ, తదితరులు అయోధ్య బాల రాముని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దేవుడు బాల శ్రీరాముని తాను పుట్టిన గడ్డపై నూతనంగా నిర్మించినటువంటి అయోధ్య శ్రీరాముని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఎన్నో ఏళ్లగా అయోధ్యలోని శ్రీరాముని ఆలయం కలగా ఉండగా నేడు ఆలయం నిర్మించడం అలాగే బాల శ్రీరాముని దర్శించుకోవడం మాకు ఎంతో అదృష్టంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల నుంచి దేశాల నుంచి అయోధ్యలోని శ్రీరాముని దర్శించుకుంటకు వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.

## పోటీ పరీక్షల్లో ఠాగూర్ విద్యార్థుల ప్రతిభ



**ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

పేట ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పదవ తరగతి పోటీ పరీక్షలలో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించడం జరిగింది కే మోహన్ నరేంద్ర నియోజకవర్గస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ విశ్వ సాయిజూనియర్ కాలేజీ ద్వారా ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు నూరు శాతం ఫీజు రాయితీ పొందడం జరిగింది వి యశ్విత నియోజకవర్గ స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించి విశ్వసాయి జూనియర్ కాలేజీలో రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్లో 75% ఫీజు రాయితీతో సీటు సాధించడం జరిగింది అదేవిధంగా ఎస్ డి సుహానా నియోజకవర్గ స్థాయిలో పదో ర్యాంకు కైవసం చేసుకుని కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో రారాజు ఠాగూర్ స్కూల్ అని నిరూపించడం జరిగింది

## సింగరాయకొండమండల పరిధిలో వైసీపీ ని వీడి టిడిపిలో 40 కుటుంబాలు చేరిక

**కొండేపి,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



కొండేపి నియాజక వర్గం సింగరాయ కొండ మండల పరిధిలో ని ఊళ్ల పాలెం గ్రామపం చాయతీ కొత్తపాలెంలో 20 కుటుంబాలు వైఎస్ఆర్సిపిని విడిచి టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు ఈ కార్యక్రమం నిర్వహించారు మండల నాయకులు గ్రామ నాయకులు ఇందులో ప్రముఖులు మాజీ ఎంపిటిసి సభ్యురాలు బాలకోటమ్మ కొక్కిరిగడ్డ బాలచంద్రావు శ్రీనివాసులు నాయుడు నాగరాజు శ్రీనుబాబు వర్మ కన్నా గోపాల్ తదితర ప్రముఖులు ఉన్నారు. అదేవిధంగా సోమరాజు పల్లి పంచాయతీ పరిధిలో టి పి నగర్ లో కూడా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చల్లంచర్ల శివ నాగార్జున పొట్లూరు గణేష్ సుచంద్రా బాపట్ల కృష్ణ బొజ్జ బ్రహ్మయ్య టీడీపీ జనసేన కూటమి విజయ అవకాశాలు ఉన్నాయని ఉద్దేశంతో ప్రజలకు మంచి చేస్తారని ఆలోచనతో చేరుతున్నట్లు మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు తెలియజేశారు.

## కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ చేతుల మీదుగా చెవిటి మిషన్ల పంపిణీ





**ఉదయగిరి,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణం నందు చెవి, ముక్కు మరియు గొంతు సమస్యలతో బాధపడుతున్నవారి కోసం అనుభవజ్ఞులైన డాక్టర్ల చే వైద్యసేవలందించుటకు మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంపుకు మన నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల నలుమూలలు నుండి చెవి,ముక్కు మరియు గొంతు సమస్యలు ఉన్న ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిమిత్తం వచ్చిన ప్రజలకు వినికిడి సమస్య ఉన్న బాధితులను మెరుగైన వైద్య పరీక్షలు చేయించి, ఉచితంగా మందులను పంపిణీ చేసి, చెవిటి మిషన్లు అవసరమైన 27 మందికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ చేతుల మీదగా ఉచితంగా చెవిటి మిషన్ లను అందించడంతో పాటుగా అందరికీ భోజన సదుపాయం కల్పించారు.

## గౌవ్ చలో అభియాన్.. పల్లెకు పోదాం





- కార్యక్రమం నిర్వహించిన జిల్లా కన్వీనర్ దాసరి ప్రసాద్

**విడవలూరు,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

భారతీయ జనతా పార్టీ గావ్ చలో అభియాన్ పేరుతో దేశంలో ఉన్న 7 లక్షల గ్రామాలకు ఒక్కొక్క బీజేపీ నాయ కుడు గ్రామాల్లోకి వెళ్లి 24 గంటలు ఉండి ఆ గ్రామంలో ఉండే పరిస్థితులను ,సమస్యలను తెలుసుకుంటూ భారతీయ జనతా పార్టీని ఎలా బలోపేతం చేయాలి అనే కార్యక్రమం చేపట్టారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ కార్యక్రమం గావ్ చలో అభియాన్ పల్లికి పోదాం పేరుతో 9 10 11 తేదీలలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ గా బిజెపి నెల్లూరు జిల్లా కన్వీనర్ దాసరి ప్రసాద్ ను నియమించారు. అందులో భాగంగా ఆదివారం నాడు దాసరి ప్రసాద్ పల్లికి పోదాం కార్యక్రమంలో భాగంగా విడవలూరు మండలం లో పర్యటించారు. మండలంలోని రామతీర్థం, విడవలూరు , పార్లపల్లి గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామాల్లోని సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై ప్రధాని నరేంద్ర ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్ బియ్యం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. దేశంలోనే అన్ని వర్గాల వారికి అనేక రకాల ప్రభుత్వ పథకాలు రూపొందించి ముఖ్యంగా విశ్వకర్మ యోజన క్రాప్ ఇన్సూరెన్స్, పీఎం కిసాన్ సామాన్ నిధి తదితర పథకాలు ద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు భారతీయ జనతా పార్టీ చేరువుతుందని అన్నారు. అనంతరం మోడీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు దేశంలో ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో అదేవిధంగా నెల్లూరు జిల్లాలో భారతీయ జనతా పార్టీని గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడం కోసం ఈ పల్లెకు పోదాం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశా రు. మరలా దేశంలో నరేంద్ర మోడీ ప్రధాని చేయడం కొరకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కష్టపడి పనిచేసే మంచి మెజార్టీతో మళ్లీ మోడీ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్,పార్లపల్లి గ్రామానికి ఇన్చార్జిగా విచ్చేసిన మల్లు రవి, యువకులు తదితరు పాల్గొన్నారు.

# ఉదయగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నేనే అపోహాలొద్దు






- కార్యకర్తలే పార్టీకి బలం వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడమే నా కర్తవ్యం.
- ఉదయగిరి ప్రాంత ఆగిన అభివృద్ధి కొనసాగించేందుకు కలిసి నడుద్దాం
- నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు

**ఉదయగిరి,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెంకట రామారావు పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తానేనని నాయకులు కార్యకర్తలు ఎటువంటి అపోహాలు వద్దు అని అన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, కార్యకర్తలే పార్టీకి బలం వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడమే నా కర్తవ్యం అని తెలిపారు .పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకి గుర్తింపు తీసుకొస్తానని, ఉదయగిరి ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగింది తిరిగి మళ్లీ ఉదయగిరి ప్రాంతంలో ఆగిన అభివృద్ధి కొనసాగించేందుకు కలిసి నడుద్దామని అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు మండల కన్వీనర్లు, నియోజకవర్గ నాయకులు, జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపు గా తొగరు మూర్తికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్









- సొసైటీ కార్యదర్శి శర్మ చేతులు మీదుగా మెంబర్ షిప్ కార్డు ధృవీకరణపత్రం ప్రదానం.
- తొగరు మూర్తి కి పలువురు అభినందనలు.

**రామచంద్రపురం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

సమాజ హిత సేవలకు గుర్తింపు గా రామచంద్రపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తొగరమూర్తికిఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ గా అవకాశం దక్కింది. దీంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ గా నియమించినట్లు తొగరుమూర్తిని నియమించారు. ఈమేరకు ఆదివారం రామచంద్రపురం పట్టణంలో తొగరు మూర్తి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి విషయాన్ని తెలియజేసారు. ఈసందర్భంగా మూర్తి మాట్లాడుతూ తనకు దక్కిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ షిప్ కార్డ్ తోపాటు ధృవీకరణపత్రం సొసైటీ సెక్రటరీ డాక్టర్ పి.ఎస్.శర్మ చేతులమీదుగా అందజేసారని తెలిపారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరిట్ వుండి ఆర్థిక ఇబ్బందుల వల్లా చదువుకోలేని ఎంతోమంది యువతీ యువకులకు ఆర్థికంగా అండగా నిలిచి చదివించానని,వందలాది మంది విద్యార్థిని విద్యార్థులకు సైతం వారి భవిష్యత్తుకు ఉపయోగపడే పలు రకాల అనేక పుస్తకాలనుః అందజేశానని ,ఇలా అనేక సమాజ హిత కార్యక్రమాలు చేస్తూ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజవర్గంలో 1989 నుంచి నేటి వరకు గర్భిణీ స్త్రీలకు,రోగులకు, ప్రభుత్వ , ప్రైవేట్ హాస్పిటల్లో వారి అవసరాలకు అనగుణంగా ఆపరేషన్ సమయంలో రక్తం కావాలి అని డాక్టర్లు పిలుపునిచ్చిన సమయంలో తానే పలుమార్లు స్వచ్ఛందంగా రక్తాన్ని అందించి వంద లాదిమంది తల్లులను బిడ్డలను కాపాడగలిగానని మూర్తి తెలిపారు.అలాగే 22 నేత్రాలను హైదరాబాద్ ఎల్ .వి. ప్రసాద్ ఐ బ్యాంకు కు,కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ కి,నిడదవోలు డేవిడ్ ఐ బ్యాంక్ కి పంపానట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడిగా పేదలకు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నానని ఈసందర్భంగా తెలిపారు. వందలాదిమంది నిరుపేద కుటుంబాలకు అనేక సేవా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 2001 నుంచి కాలేజీలు,హై స్కూల్స్ లలో,శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు వ క్రీడా ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు చైతన్య ఉచిత యోగా శిక్షణా సంస్థ గురువుగా సూర్య నమస్కారములు,యోగా ఆసనాలు ఉచితంగా నేర్పుతూ దేశ సంస్కృతి సంప్రదాయాలు గురించి తెలియజేస్తున్నానని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా జిల్లాకలెక్టర్ ఉంటారని తెలుపుతూ రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ గా తానం సమాజంలోని పేదవారికి,ఆపదలో ఉన్నవారికి మరింత సేవ చేసుకునే అవకాశం కలిగిందని ఈసందర్భంగా సంతోసం వ్యక్తం చేశారు. నా సేవలను గుర్తించి లైఫ్ మెంబర్ గా నన్ను తీసుకున్నందుకు రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులకు మూర్తి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సమాజ సేవకులను,మానవతావాదులను, మేధావులను రెడ్ క్రాస్ సంస్థలో సభ్యులుగా జాయిన్ చేస్తానని తెలియజేశారు.కాగా విషయం తెలసిన సందర్భంగా డాక్టర్ లయన్ జి వి రావు,ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వీరభద్రుడు ,శ్రీ సత్యమూర్తి ఫౌండేషన్ అధక్షులు తాడాల సత్యనారాయణ, గుబ్బల శ్రీనివాస్, అబ్బాయి రెడ్డి, చంద్రు వెంకట్రావు చౌదరి డాక్టర్ సునీత డాక్టర్ చక్రధర్ డాక్టర్ మోహన్ తదితరులు తొగరు మూర్తిని ఈసందర్భంగా అభినందించారు..

## నాటు సారా తయారి స్తావరాలపై దాడి.

**50 లీటర్ల బెల్లపు ఊట**
**2లీటర్ల నాటు సారా స్వాధీనం**
**ఒకరు అరెస్ట్**
**పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు.**



**భీమవరం,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నాటు సారాను నిర్మూలించేందుకు గాను అడిషనల్ ఎస్పీ ఎస్ ఈ బి రవి కుమార్ పశ్చిమ గోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ భీమరావు ,ఆధ్వర్యంలో భీమవరం డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి పర్యవేక్షణలో భీమవరం రూరల్ సిఐ సత్య కిషోర్ ఆధ్వర్యంలో పాలకోడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో, పాలకోడేరు ఎస్సై ఎన్.శ్రీనివాసరావు వారి సిబ్బంది తో విస్సాకోడేరు గ్రామం వంకాయల పాలెం లో నాటు సారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి, నాటు సారా తయారు చేయుటకు నిల్వ చేసిన 50 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసినారు. మరియు 2లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని ,కదలి పల్లంశెట్టి పై కేసు నమోదు చేయబడినది.

## 16న గ్రామీణ భారత్ సమ్మె ను జయప్రదం చేయండి.

**వీరవాసరం,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 16వ తేదీన గ్రామీణ భారత్ సమ్మె లో భాగంగా వీరవాసరం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయా తరగతుల ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ దుష్ట విధానాలను ప్రజలకు వివరించాలని ఆదివారం వీరవాసరంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జుత్తిగ నరసింహా మూర్తి, ఆకుల హరే రామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల మీద దాడి చేస్తుందని అన్నారు. గుడి కట్టడం ద్వారా విగ్రహాలు నిలబెట్టడం ద్వారా అభివృద్ధి జరగదని, ప్రజలు సమస్యలు పరిష్కారం కావని వారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం నిధులు కేటాయించడం, ప్రణాళికల రూపొందించడం ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గత పది ఏళ్ల కాలంలో విశాఖ ఉక్కు లాంటి పరిశ్రమను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, గతం కంటే అదనంగా సాగు భూమిని పెంచేందుకు ఏ చర్యలు తీసుకోలేదని అలాంటప్పుడు అభివృద్ధి ఎలా జరుగుతుందని అన్నారు. మాయ మాటలతో ప్రజలను ఎల్లకాలం మోసగించలేరని అన్నారు. రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు ఉద్యోగులు అన్ని తరగతుల ప్రజలు కేంద్ర ప్రభుత్వ విధానాలతో విసిగిపోయి ఉన్నారని అన్నారు. అందులో భాగమే ఈ సమ్మె అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ మణిపూర్, జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్ వంటి అనేక రాష్ట్రాలలో బిజెపి విష పరిపాలన స్పష్టంగా కనబడుతుందని అన్నారు. ఈ దుష్ట పరిపాలన ఇతర రాష్ట్రాలకు ముఖ్యంగా మన రాష్ట్రానికి చేరకముందే అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాము, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి సూర్యచంద్రరావు, సిఐటియు నాయకులు కే సత్తిబాబు, నాగరత్నం, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు

## కొత్తిమీర కదా అని లైట్ తీసుకుంటున్నారా..

షుగర్ వ్యాధిలో ఉపశమనం కలిగిస్తుంది: ప్రస్తుత కాలంలో ప్రజలను భాదపడుతున్న ఆరోగ్య సమస్యల్లో షుగర్ వ్యాధి ఒకటి. షుగర్ వ్యాధితో బాధపడేవారు కొత్తమీర తీసుకోవడం వల్ల ఈ శరీరంలో చెక్కర స్థాయిలు అదుపులో ఉంటాయి. దింతో షుగర్ వ్యాధి నుంచి ఉపశమనం కల్గుతుంది. అంతర్గత మంటను తగ్గిస్తుంది: శరీరంలో చాల సార్లు మంటగా అనిపిస్తుంది. అలంటి సమయాల్లో కొత్తమీరను ఉపయోగించడం వల్ల ఆ నుంచి బయటపడొచ్చు.అధిక రక్తపోటును నియంత్రిస్తాయి: ప్రస్తుత జీవనశైలిలో చిన్న, పెద్ద తేడాలేకుండా భాదపడుతున్న సమస్య రక్తపోటు. ఈ సమస్య ఉన్నవారు ఆహారం పట్ల జాగ్రత్త వహించాలి. రోజు కొత్తమీర తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి కాస్త ఉపశమనం వస్తుంది. అంతే కాదు మూత్ర సమస్య, చర్మ సమస్య, మూర్ఛ సమస్య, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోను కొత్తిమీర ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. పచ్చి కొత్తిమీర లిపిడ్లకు అద్భుతమైన మూలం. ఇది మూడు విధాలుగా మేలు చేసే ఔషధాలు. పచ్చి కొత్తిమీరను ఎక్కడ ఉన్న సువాసనతో సువాసన మనసును ఉత్తేజపరుస్తుంది. ఇందులో ఉండే ఎసెన్షియల్ ఆయిల్ దీనికి కారణం. ఎసెన్షియల్ ఆయిల్ అంటే మూలికలు లేదా ఔషధాల నుండి తయారుచేసిన స్వచ్ఛమైన నూనె ఇందులో ఇమిడి ఉంటుంది.

## ఖరీఫ్ పంటనష్టం వెంటనే విడుదల చేయాలని కౌలురైతుల సంఘం డిమాండ్




**భీమవరం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో గత సారవ పంటకు సంభవించిన మిచౌంగ్ తుఫాన్ పంట నష్ట పరిహారం తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కౌలురైతుల సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు భీమ వరంలోని క్లాత్ మర్చంట్ భవనంలో రాష్ట్ర అధ్యక్షులు వై.రా ధాకృష్ణ జరిగాయి. ఆదివారం వ్యవసాయ సంక్షోభం, కౌలురై తుల సమస్యలపై క్లాసును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ బోధించారు. ఈ సందర్భంగా కౌలురై తుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. హరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సారవ పంటకు దెబ్బతిన్న పంట నష్టం ఇంతవరకు విడుదల చేయకపోవటం దారుణమ న్నారు. తక్షణం కౌలురైతులకు పంటనష్టం, పంటల బీమా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో నలభై శాతం పైబడి ధాన్యం డబ్బులు ఇవ్వాలని అన్నారు. జగన్ తెచ్చిన కౌలురైతుల చట్టానికి సవరణ చేసి భూయజమానుల తో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే రాను న్న ఎన్నికల్లో కౌలురైతుల ఆగ్రహానికి గురౌతారని హెచ్చరిం చారు. శిక్షణా తరగతులకు ప్రారంభ చూచికగా సంఘం సీనియర్ నాయకులు బి.రామకృష్ణ జెండా అవిష్కరించగా. క్లాసుల్లో ఇటీవల మృతి చెందిన సంఘం రాష్ట్ర నాయకులు ఎ.బాలకృష్ణకి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు టి.గోపాల్,పి.రంగారావు, సిహెచ్ సైదులు, బి.శ్రీనివాసరావు, ఎం.రామాంజనేయులు. వీ.రాజ బాబు, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న నిర్భయంగా నా దృష్టికి తీసుకురండి.

- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

**భీమవరం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



ప్రజలు అవసరాలు మేరా గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావా లని వెంటనే పరిష్కరించే దిశ గా చర్యలు తీసుకుంటానని నర సాపురం శాసనసభ్యులు మరి యు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మండలంలోని తీర ప్రాంతమైన వేముల దీవి ఈస్ట్ గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. గ్రామంలోని ప్రజలతో మమేకమై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న నిర్భయంగా తన దృష్టికి తేవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కోట్లాది నిధులు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు. నగరాలు పట్టణాలతో పాటు గ్రామాలు అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే ఈ గ్రామంలో సచివాలయ భవనము రైతు భరోసా కేంద్ర వైయస్సార్ హెల్త్ క్లినిక్ అంగన్వాడి భవనము తో పాటు పలు రోడ్లు నిర్మించు కొన్నామన్నారు. వచ్చే వేసవికాలంలో ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలను తీసుకున్నామని గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామ సర్పంచి తిరుమని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల రవికుమార్, సచివాలయం కన్వీనర్ తిరుమని శ్రీనివాస్, పోతుల రమేష్,అడ్డాల నరసింహారావు, మామిడి శెట్టిశ్రీను,తిరుమని అర్జునరావు, తదితరులు ఉన్నారు.

# దేశంలో బీజేపీ వల్ల అభివృద్ధి సాధ్యం.

**పాలకోడేరుమండల బిజెపి కన్వీనర్ ఇంజేటి వెంకటేశ్వర్లు**
**పాలకోడేరు మండలంలో పల్లెకి పోదాం కార్యక్రమం.**

**భీమవరం ఫిబ్రవరి 11 శ్రీ చక్ర.**

భారతీయ జనతా పార్టీ పల్లెకు పోదాం పాలకోడేరు మండల కన్వీనర్ ఇంజేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాలకోడేరు మండలం గొరగనముడి కొండేపూడి ,విస్సా కోడేరు ,కుముద వల్లి గ్రామాలలో పల్లెకు పోదాం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో పాలకోడేరు మండల కన్వీనర్ ఇంజేటి వెంకటేశ్వర్లు కో కన్వీనర్ చెన్నం శెట్టి నాగరాజు పాలకోడేరు మండల అధ్యక్షులు ఐకే రాజు ,ప్రసాదం ఏడుకొండలు ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు భగవాన్ రాజు ,జిల్లా కోశాధికారి పాకర్ల హరి ప్రసాద్ ,ఇం జెటి రఘుపతి ,గడ్డం శాంతారావు నీలి గోపాలకృష్ణ ,బిజెపి రామారావు, వెంకటేష్ ,కొండలరావు మాచర్ల మల్లేశ్వరరావు ,శ్రీరాముల సత్యనారాయణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బౌద్ధ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి.



**రామచంద్రపురం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

ఈనెల 25, 26 తేదీలలో విశాఖపట్నంలో జరిగే 11వ బౌద్ధ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక చెలికాని రామారావు స్మారక భవనంలో ఏర్పాటుచేసిన బి.ఎస్.ఐ సమావేశానికి అధ్యక్షత వహించి రాంబాబు మాట్లాడుతూ భారతీయ ధార్మిక భావనలో బుద్ధుని బోధలు అత్యున్నతమైనవని అన్నారు. బౌద్ధ వైభవాన్ని పునరుద్ధరించాలన్న ధ్యేయంతో ఈ మహా సమ్మేళనాలను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రాష్ట్ర బి. ఎస్. ఐ. న్యాయ సలహాదారుడు కె భరత్ కుమార్ మాట్లాడుతూ బౌద్ధం ప్రజ్ఞ, కరుణ, సమతలను బోధిస్తోందని ఈ మూడు సిద్ధాంతాలు నేటి ప్రపంచానికి అత్యవసరమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తెలిపారన్నారు.అనంతరం బౌద్ధ సమ్మేళన కరపత్రాన్ని, భారత దేశ జాతీయ చిహ్నాలు-బౌద్ధం అనే క్యాలెండర్ ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళి మోహన్, వెంకటరమణ ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, యడ్ల కుటుంబ రావు, బి.ఎస్.ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారంగూడెంలో పల్లెకు పోదాం



**చింతూరు,ఫిబ్రవరి 11(శ్రీచక్ర):**

చింతూరు మండలం కారం గూడెం గ్రామంలో ఆదివారం పల్లె కు పోదాం కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షులు దాసరి వెంకట సూర్య రమణారెడ్డి (చిట్టిబాబు) నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాసరి వెంకట రమణారెడ్డి మాట్లాడారు.ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని గ్రామస్తులకు వివరించారు.ఇంటింటికి తిరుగుతూ బిజెపి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజానీకానికి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.అలాగే మన సంకల్పం వికసిత భారత్ క్యాలెండర్ ను ఆవిష్కరి ంచారు.2024 పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి వీర్రాజు,కారం.చుక్కమ్మ,మడివి రాజమ్మ,కారం. లాలమ్మ, కారం. రంగమ్మ,కారం.కన్నమ్మ,మడకం.దూలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన





- **వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సై శ్రీనివాస్**

**చింతూరు,ఫిబ్రవరి11(శ్రీచక్ర):**

శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో చింతూరులో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.చింతూరు లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని చింతూరు ఎస్సై శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.జనరల్,క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు అక్కినేని.లోకేష్,గైనకాలజిస్ట్ సూరపనేని.శ్రీక్రాంతి లు వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 250 మంది రోగులు హాజరయ్యారు.వైద్య శిబిరానికి హాజరైన వారికి అవసరమైన ఈసీజీ,హెచ్ బి,సి బి పి,రక్త పరీక్ష ,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు అక్కినేని.లోకేశ్, సూరపనేని .శ్రీక్రాంతి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను భద్రాచలంలో ప్రారంభించామని తెలియజేశా రు.ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ వైద్య శిబిరానికి హాస్పిటల్ మేనేజర్ కొప్పుల .మురళి, హాస్పిటల్ సిబ్బంది ,గ్రామీణ వైద్యులు హనీఫ్, సాయి, సాగర్,రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వ్యవస్థ భారతీయసంస్కృతికి ఆయువుపట్టు:లయిన్ జి.వి.రావు.





- **వివాహ దినోత్సవం పురస్కరించుకుని దంపతులకు జి.వి. రావు సత్కారం.**

**రామచంద్రపురం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

భారతీయ సంస్కృతికి వివాహ వ్యవస్థ ఆయువు పట్టు అని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి. రావు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ప్రపంచ వివాహ దినోత్స వం జరుపుకునే సందర్భాన్ని పురస్కరించుకొని మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన10వ తరగతి విద్యార్థుల ఎస్.ఎస్.సి విజయభేరి కార్యక్రమంలో కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను మోడరన్ విద్యాసం స్థల అధినేత లయిన్ జి.వి.రావు ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ వివాహబంధం భారతీయ సంస్కృతికి ఆయువుపట్టు అని పేర్కొన్నారు. ఆలు మగల మధ్య సఖ్యత ఉన్న కుటుంబాల్లో ఆనందం వెల్లివిరు స్తుందని, అలాగే రాబోయే పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులకు తల్లిదండ్రులు నిరంతరం చేదోడు వాదోడుగా నిలవాలని, విద్యార్థులకు ఇంటి దగ్గర ప్రశాంతమైన వాతావరణం కలుగజేయాలని పేరెంట్స్ ని కోరారు. హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమ ంలో ప్రధానోపాధ్యాయులు ఎం.చిట్టిబాబు, హైస్కూల్ స్టాఫ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# భీమవరంలో థామస్ ఆల్వా ఎడిసన్ జయంతివేడుకలు

**భీమవరం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

ప్రపంచంలో మొట్టమొదటిగా విద్యుత్ బల్బును కనుగొన్న శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిసన్ జయంతిని విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం వన్ టౌన్ లోని విద్యుత్ ఉప కేంద్రం నందు నిర్వహించారు. ముందుగా థామస్ అల్వా ఎడిసన్ చిత్రపటానికి విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఉపాధ్యక్షులు ఇందుకూరి శివాజీ వర్మ, బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల లీలా కృష్ణ మూర్తి పుష్ప మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1847లో ఫిబ్రవరి 11వ తేదీన, అమెరికా దేశంలో థామస్ అల్వా ఎడిసన్ జన్మిం చారని, మొట్టమొదటిగా విద్యుత్ బల్బును కనిపెట్టి ప్రపంచానికి వెలుగునిచ్చిన మహాను భావుడు థామస్ అల్వా ఎడిసన్ అనేక ఉపకరణాలు కనిపెట్టి మానవ జీవితానికి దోహదపడ్డారని, వారు చరిత్ర ఉన్నంతవరకు గుర్తుండిపోతారని నివాళులు అర్పిం చారు. నిర్వాహకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ కనిపె ట్టిన బల్బు మూలాధారంగా అనేక రకాలైన టెక్నాలజీలతో ఈనాడు ప్రపంచం అంతా వెలుగులతో కాంతిమయంగా, అనేక రకాల విద్యుత్ పరికరాలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామని వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిస్సా ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పస్తుల రామకృష్ణ ,అరసవల్లి మణికంఠ వెంకటేష్, వాల్మీకి బాలాజీ, మాదాసు రంగబాబు, మండపాక వరప్రసాద్ ,కొమ్మన తేజ, పస్తుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల నేపథ్యంలో మీడియా ప్రతినిధుల భద్రతకు పోలీసులు, అధికారులు ప్రత్యేక చర్యలు అమలు చేయాలి.

- **ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి సోమ సుందర్.**

**భీమవరం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మీడియా ప్రతినిధుల భద్రతకు పోలీసులు, అధికారులు ప్రత్యేక చర్యలు అమలు చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి సోమ సుందర్ విజ్ఞప్తి చేశారు. భీమవరంలో ఆదివారం నాడు భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే భీమవరం యూనిట్) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. యూనిట్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. గత నెలలో నిర్వహించిన జిల్లా ఏపీయూడబ్ల్యూజే మహాసభలో జిల్లా కమిటీకి ఎన్నికైన భీమవరం యూనిట్ సభ్యులకు, జిల్లా ముఖ్య నాయకులకు అభినందన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సోమ సుందర్ మాట్లాడుతూ పాత్రికేయులపై ఈ జనవరి ఫిబ్రవరి నెలలోజరిగిన దాడులను ప్రస్తావించారు. ఒక సంఘటన జరిగినప్పుడు దాని పరిష్కారానికి స్థానిక యూనిట్ సభ్యులు చొరవ తీసుకుని పరిష్కరించాలని, కానీ పక్షంలో అది జిల్లా యూనియన్ దృష్టికి తీసుకువచ్చి దానిపై ఉద్యమం చేపట్టవచ్చు అని చెప్పారు. నరసాపురంలో ఈనాడు రిపోర్టర్ పై సంఘటన, దెందులూరు లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభలో, చింతలపూడిలో చంద్రబాబు సభ వద్ద జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్న అందరికీ నిబంధనలను సడలించి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో భీమవరంలో జర్నలిస్టులకు మూడు రోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షుడు వి ఎస్ సాయిబాబ, జనరల్ సెక్రటరీ గజపతి వరప్రసాద్, సీనియర్ జర్నలిస్టు గంటాగోపి, భాస్కర్ రావు తదితరులు మాట్లాడుతూ యూనియన్ ఐక్యత గురించి ప్రస్తావించారు. తదుపరిపశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కు ఇటీవల ఎన్నికైన నూతన కమిటీ నాయకులకు అభినందన సత్కారం నిర్వహించారు. తొలిత ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఆవిష్కరించారు. చివరిగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి సాయిబాబా, ప్రధాన కార్యదర్శి గజపతి ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి భాస్కర రావు, ఎలక్ట్రానిక్స్ మీడియా కోశాధికారి ఏబీఎన్ వర్మ, ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, సభ్యులు లింగమూర్తి, నూకల సత్యనారాయణ లనుసత్కరించారు.జిల్లాలోని ఏడు అసెంబ్లీల నుంచి ముఖ్యమైన ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీచక్ర
సోమవారం । ఫిబ్రవరి । 12 । 2024
Monday । 12 । February । 2024
email: sreechakratelugu@gmail.com



# బిజెపి అభివృద్ధి సంక్షేమ పథకాలుపై "పల్లెకి పోదాం"










**బిజేపీ తోనే దేశ అభివృద్ధి సాధ్యం .**

**కాజులూరు మండలం బిజెపి శ్రేణులు.**

**రామచంద్రపురం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

భారతీయ జనతా పార్టీ పల్లెకు పోదాం ముగింపు కార్యక్రమం కాజులూరు మండల అధ్యక్షులు సలాది వీరబాబు ఆధ్వర్యంలో కుయ్యేరు ,కోలంక గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు ,ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో బిజేపి శ్రేణులు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే బిజేపి ప్రభుత్వం తోనే సాధ్య మౌతోందని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గావ్ ఛలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రామంలో భాగంగా గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమంలో ప్రజలకు వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఓటర్లు , కార్యకర్తలతో సమావేశమై స్ధానిక పరిస్ధితులపై సమీక్షించారు, అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ తరాల భారతీయుల కల అయిన అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేసి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు సాటి చెప్పిన సందర్భంగా మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామసర్పంచుల ద్వారా తీర్మానాలు చేయించడం జరిగినది. అలాగే కుయ్యేరు ఉప్పుమిల్లి, కోలంక, పల్లి పాలెం ,రోడ్డు మీదుగా వాల్ రైటింగ్స్ వ్రాసారు దీంతో ఆయా చోట్ల వాల్ రైటింగ్స్ పై పలువురు ప్రశంసిచారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజి పల్లెకు పోదాం ప్రోగ్రాం కన్వీనర్ నిమ్మన రాజేష్ కోకన్దిన పినిపే సతీష్ చంద్ర ఐయితపూడి ప్రవాసి కార్యకర్త దేవు పట్టాభి మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్ పుణ్యమంతుల శివాజీ ఉపాధ్యక్షుల ఎస్వీ కృష్ణమాచార్యులు రొక్కాల సత్తిబాబు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ కార్యక్రమం జరుపుకున్న రైతు బజార్ అసోసియేషన్





**గూడూరు రూరల్ , ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

గూడూరు రైతు బజార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమం అధ్యక్షులు జోగి శివకుమార్ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి మన పాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతులకు వ్యాపారస్తులకు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో ఈ దళారీ విధానానికి స్వస్తి చెప్పడం జరిగిందని, రైతులు పండించిన పంటను వారే స్వయంగా వచ్చి ఈ రైతు బజార్లో అమ్ముకోవడం జరుగుతుందని, ఆయన తెలియజేశారు. అధ్యక్షులు జోగి శివకుమార్ మాట్లాడుతూ 11.02.1999 వ సంవత్సరంలో రాష్ట్రమంతటా రైతు బజార్లో ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా గూడూరులో కూడా రైతు బజార్ ఏర్పాటు చేసి ఈరోజుకి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రైతులను వ్యాపారస్తులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కందపాటి సుధాకర్, మణి, ఆవుల రాజగోపాల్, బి.వి.రమణయ్య, సుందరయ్య, స్వరాజ్ బాబు ప్రమీల, నాగమ్మ, రైతులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కోట లో నూతనంగా సాగర్ ఆక్వాఫీడ్స్,కెమికల్స్,ట్రేడర్స్ ప్రారంభం

**దువ్వూరు రమణారెడ్డి, సాయి కృష్ణారెడ్డి,సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**కోట,ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని దొరువుకట్ట గ్రామానికి చెందిన దువ్వూరు రమణారెడ్డి,తనయులు శ్రీ కనుపూరు ముత్యాల మ్మ దేవస్థానం సభ్యులు దువ్వూరు సాయి కృష్ణారెడ్డి, దువ్వూరు సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో కోట గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్ళే దారి సమీపంలో కోట మెయిన్ రోడ్డులో నూతనంగా సాగర్ ఆక్వా పీడ్స్, కెమికల్స్,ట్రేడర్స్‌ను నూతన ంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు పేర్నాటి. శ్యాంప్రసాద్ రెడ్డి హాజరయ్యి సాగర్ ఆక్వా పీడ్స్,కెమికల్స్ ,ట్రేడర్స్ ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం దువ్వూరు రమణారెడ్డి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కోట, వాకాడు,చిట్టమూరు, చిల్లకూరు ప్రజలందరూ నూతనంగా ప్రారంభించిన ఈ షాపును సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం ఇన్చార్జి కొడవలూరు ధనంజయ రెడ్డి,యరటపల్లి మధుసూదన్ రెడ్డి,పాదర్తి రాధాకృష్ణారెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి,నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కొడవలూరు భక్తవత్సల రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి,మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి,పలువురు అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు, దువ్వూరు.రమణారెడ్డి కుటుంబ సభ్యుల అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






## పార్టీ బలోపేతానికి యువత అవసరం

- **పార్టీలో చేరిన యువతను అభినందించిన పురుషోత్తం రెడ్డి**



**గూడూరు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో భారతదేశం ప్రపంచ దేశాల్లో పోటీ పడుతుందని గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి యువత ప్రాధాన్యత ఎంత అవసరం ఉందని ఆయన తెలిపారు. శనివారం తిరుపతి పార్లమెంట్ జిల్లా గూడూరు నియోజకవర్గం గూడూరు అర్బన్ మండలంలో గోగినేని పురంలో గూడూర్ అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువ వ్యాపారవేత్తలు కె దయాకర్ , వి రాఘవేంద్ర, సురేష్ లకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి యువ వ్యాపారవేత్తలను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ, తిరుపతి పార్లమెంట్ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుపుకు పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికుల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ కుంటా నరేంద్ర,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులుతో సత్యవేడు లో ఈ సారి విజయదుందుభి మోగిస్తున్నాం - నూకతోటి రాజేష్

- **అధిష్టానం ఆదేశాలతో వేలూరు రాకేష్ నాయకత్వంలో పార్టీ ని బలోపేతం చేస్తాం**
- **బి యన్ కండ్రిగ లో మొదటిసారిగా వైసీపీ నాయకులతో భేటీ అయిన నియోజకవర్గ ఇంచార్జ్.**

**బి యన్ కండ్రిగ, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**





తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని బి యన్ కండ్రిగ మండలం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో,కార్యకర్తలు తో పరిచయ వేదికగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో సత్యవేడు నియోజకవర్గ సమన్వయ కర్త నూకతోటి రాజేష్ మాట్లాడుతూ నియోజక వర్గ అభ్యర్థి గా జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు సత్యవేడులో పోటీ చెయ్యడానికి సిద్ధపడ్డాను అని, కార్యకర్తలు, నాయకులు, అందరూ కలిసి పార్టీకి కృషి చేయాలని కోరారు. విబేధాలు పక్కన పెట్టి జగన్ ముఖ్యమంత్రి ని చేసే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని, రాబోయేది వైసిపి ప్రభుత్వమేనని, పచ్చ పార్టీ చేస్తున్న ప్రచారాలును తిప్పి కొట్టాలని ,ఆయన తెలిపారు. ఇంచార్జ్ తో పాటు జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ వేలూరు రాకేష్, మాజీ శాసనసభ్యులు సురాజన్ కుమారుడు సూరజ్ ఆనంద్ కూడా పాల్గొన్నారు. వేలూరు రాకేష్ మాట్లాడుతూ, నియోజకవర్గ స్థాయిలో టీడీపీ చేసింది శూన్యం అని,2019 లో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరిగింది అని,దుష్టచతుష్టం పై పోరాడటానికి కార్యకర్తలు అందరూ సిద్ధం అవ్వాలని, అధిష్టానం ఆదేశించి నూకతోటి రాజేష్ ని సమన్వయ కర్త గా నియమించింది కాబట్టి ,ఈయన గెలుపే లక్ష్యం గా పని చెయ్యాలని సత్యవేడు ని జగన్ కు బహుమతిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉగ్గుమూడి గురునాధం,కంచన పుత్తూరు గురవయ్య, వై.ప్రసాద్ పాల్ వైయస్. ఆనంద్ మని నాయుడు, రవి,ప్రసాద్, చంద్ర,యూత్ కిరణ్,వెంకటేష్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు డబ్బు ఇచ్చే రాజకీయ పార్టీలను ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలి : బిఎస్పి తిరుపతి ఎంపీ అభ్యర్థి గురప్ప

**వరదయ్యపాలెం, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**



బహుజన సమాజ్ పార్టీ,ఏనుగు గుర్తుకుఓట యండి, వేయించ ండని, పార్లమెంట్ అభ్యర్థి రిటైడ్ జడ్జి గురప్ప ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటుకు డబ్బు ఇచ్చేవారికి ఓటు వేయద్దు అన్నారు. మొదట డబ్బిస్తారు తర్వాత ఓట్లేసిన వారిని బిచ్చగాళ్లు చేస్తారు అన్నారు. ప్రతి పల్లెకు ఈ నినాదం తీసుకెళ్ళాలని అన్నారు. జ్యోతిరావు పూలె,అంబేద్కర్ ఆశయాలతో పనిచేసే ప్రభుత్వంను ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమయింది అన్నారు. ప్రజలకు చట్ట పరమైన,న్యాయ పరమైన సమస్యలు వచ్చినపుడు న్యాయ సేవా కేంద్రాల ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని ఆయన తెలిపారు. నక్కల మిట్ట, ఇంటి స్థలాల మంజూరు,విద్య, వైద్యం,స్థానిక సమస్యలు పరిష్కారం విషయంలో ప్రస్తుత పరిస్థితులు ప్రజలకు తెలుసు అన్నారు. సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ధనంజేయను గెలిపించండన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జయచంద్ర,అసెంబ్లీ అధ్యక్షులు దామోదరం, ఎలుమలై, మనోహర్, మురళీ,వనరాజు, అదిశరాజు,కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## పెనుబోలు.దయాకర్ రెడ్డికి నివాళాలు అర్పించిన నేదురుమల్లి.రాంకుమార్ రెడ్డి



**కోట,, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెంలో మృతి చెందిన మాజీ సహకార సంఘం చైర్మన్,మాజీ సర్పంచ్, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు పెనుబోలు.దయాకర్ రెడ్డి మృతదేహం వద్ద ఆదివారం సాయంత్రం కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి ఇంచార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళాలు అర్పించారు. అనంతరం పెనుబోలు దయాకర్ రెడ్డి తనయుడు ను,కుటుంబ సభ్యులను పరామర్శించారు.నేదురుమల్లి.రామ్ కుమార్ రెడ్డి వెంట వాకాడు ఏఎంసి చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి,వైసీపీ నాయకులు వేమారెడ్డి షనీల్ కుమార్ రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, గూడలి ఉపసర్పంచ్ పల్లె మల్లు.విజయ సారధి రెడ్డి, నేదురుమల్లి.హరిచంద్రా రెడ్డి,కోట,వాకాడు,చిట్టమూరు మండలాల వైసీపీ నాయకులు ఉన్నారు.

## ఆరెంజ్ తినడం వల్ల లాభాలు..?



నారింజ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, ఫ్లేవనాయిడ్, అమినో యాసిడ్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్ వంటి మూలకాలు ఎక్కువగా ఉంటాయి.నారింజ పండు ఆరోగ్య పరంగా చాలా ప్రయోజనక రమైనదని రుజువు చేస్తుంది. కానీ నారింజ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఆరెంజ్ తినడం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. నారింజ పండును తీసుకోవడం గుండెకు చాలా మేలు కలుగుతుంది. ఎందుకంటే నారింజ లో పొటాషియం,విటమిన్ సి అనేవి చాలా పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి మీరు నారింజను తీసుకుంటే అది గుండెను చాలా ఆరోగ్యంగా ఉంచుతు ంది. ఇంకా అలాగే, ఒక వ్యక్తి కొలెస్ట్రాల్ స్థాయి చాలా ఎక్కువగా ఉంటే, అది కూడా ఈజీగా నియంత్ర ణలో ఉంటుంది.ఈ నారింజ పండ్లను తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బాగా బలపడుతుంది. ఎందుకంటే నారింజ పండులో విటమిన్ సి అనేది పుష్కలంగా లభిస్తుంది. కాబట్టి, మీరు ప్రతిరోజూ కూడా నారింజను తీసుకుంటే, మీరు ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ బారిన పడకుండా చాలా వరకు ఈజీగా నివారించవచ్చు.ఈ నారింజ పండు రక్తపోటు రోగులకు చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే నారింజలో పొటాషియం అనేది ఎక్కువ మొత్తంలో ఉంటుంది. అందుకే నారింజ పండ్లను తీసుకుంటే రక్తపోటు ఈజీగా అదుపులో ఉంటుంది.అలాగే ఈ నారింజ పండులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మీరు ప్రతిరోజూ నారింజ పండును తీసుకుంటే, ఇది చాలా కంటి సంబంధిత సమస్యలను నయం చేస్తుంది. కంటిశుక్లం వచ్చే ప్రమాదాన్ని కూడా ఈజీగా తగ్గిస్తుంది. నారింజ తినడం కడుపుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే నారింజలో మంచి మొత్తంలో పీచు అనేది లభిస్తుంది.కాబట్టి, మీరు ప్రతి రోజూ నారింజను కనుక తీసుకుంటే, అది జీర్ణవ్యవస్థను బాగా బలపరుస్తుంది. ఇంకా దీనితో పాటు, మలబద్ధకం కూడా తగ్గుతుంది.నారింజలో ఐరన్‌తో పాటు విటమిన్ సి ఎక్కువ మొత్తంలో ఉంటుంది.

## కలబందతో మెరిసే అందం..?

మన వయసు ఎంత పెరిగినా కూడా అందం మాత్రం తరగకూడదని అని అనుకుంటారు. ఇందులో ముఖ్యంగా ఆడవాళ్లు ముందుంటారు. అందం కోసం వారు పడే తపన అసలు అంతా ఇంతా కాదు. అందులో కూడా ఇంట్లో ఏమైనా ఫంక్షన్స్ ఉన్నాయి అంటే ఖచ్చితంగా వాళ్లే అందరికంటే అందంగా మారి హైలెట్ కావాలనుకుంటారు.అయితే ముఖానికి ఎక్కువగా క్రీమ్ లు ఇంకా బ్యూటీ ప్రొడక్ట్స్ ను వాడటం వల్ల చర్మం ఖచ్చితంగా దెబ్బతింటుంది. వాటికి బదులు ఇంట్లోనే కొన్ని టిప్స్ పాటిస్తే చాలా మంచి ఫలితం ఉంటుంది.ముఖం అందంగా, కాంతివంతంగా, ముడతలు, మచ్చలు ఇంకా మొటిమలు లేకుండా ఉండాలంటే.. అలోవెరా ను వాడటం చాలా మంచిది. అయితే మార్కెట్లో దొరికే అలోవెరా జెల్ ని కాకుండా మనకు సహజసిద్ధంగా దొరికే అలోవెరాను వాడాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.ఎందుకంటే ఇందులో టైప్ 3 కొల్లాజెన్ ఉంటుంది. ఇది చర్మం బిగుతుగా తయారయ్యేందుకు చాలా బాగా సహాయపడుతుంది. మనం తాజా కలబంద గుజ్జును తీసుకుని చర్మంపై ముడతలు ఉండే చోట రాసి మసాజ్ చేసుకోవాలి. ఇక ఒక గంట తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి లేదా వాటిని కడిగేసుకోవాలి.

# గూడూరు నియోజకవర్గంలో వైసీపీ,టీడీపీ ఎన్నికల విశ్లేషణ

- ముమ్మరంగా ప్రచార యాత్రలో దూసుకెళ్తున్న టిడిపి పార్టీ అభ్యర్థి
- సభలకు,సమావేశాలకు తప్ప ప్రచారంలో ఎక్కడ కానరాని వైసిపి పార్టీ అభ్యర్థి
- ఎక్కడ చూసినా ఆ నోట ఈ నోట ఇదే మాట...!

**కోట, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

టిడిపి పార్టీ అభ్యర్థి ఎక్కడ చూసిన ప్రచారంలో ముందంజలో ఉత్సాహంగా,ఆనందంగా అప్పుడే గెలిచిన ఎమ్మెల్యేగా,గెలవబోతున్న ఎమ్మెల్యేగా,గెలుపులో తిరుగులేదనే ధీమాతో టిడిపి పార్టీ అభ్యర్థి లో ఉండే నమ్మకం లాగా ఉన్నట్టుందని అంటున్న ప్రజానీకం......, మరో ప్రక్క అదే వైసీపీ పార్టీ అభ్యర్థి సభలకు,సమావేశాలకు తప్ప మరెక్కడా కానరాని పరిస్థితులు నెలకొంటున్నాయని ఆ నోట ఈ నోట వినిపిస్తుంది. వివరాల్లోకి వెళితే.... రాబోవు ఎన్నికల్లో గూడూరు డివిజన్ లో టిడిపి,వైసిపి పార్టీల మధ్య “"పోటా...పోటీగా"” ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఎన్నికలు ఇక ఎక్కువ రోజులు లేవని అందరికీ తెలుసిందే. ఇలాంటి సమయంలో ఎన్నికలు కొద్దిరోజులే ఉండడంతో చాకచక్యంగా అనూహ్యరీతిలో ముందస్తు అంతర్గత ప్రణాళిక బద్ధంగా డివిజన్లో ఉండే గూడూరు,చిల్లకూరు, కోట,వాకాడు,చిట్టమూరు మండలాల్లో ఉన్న అన్నీ పంచాయితీల్లోని టీడీపీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలవడమే కాకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతిఒక్కరిని కలిసి టీడీపీ ప్రభుత్వం వస్తే అభివృద్ధి మరెంత గానో ఉంటుందని చెప్పుతూ ప్రతిఒక్కరికి అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేస్తున్నారు.ఈ విధంగా చేయడం వలన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజల్లో ఉత్సాహం,ఆనందంగా ఉంటున్నారని చెప్పడంలో ఆశ్చర్యం లేదని చెప్పవచ్చును అని ప్రజలు అంటున్నారు.గూడూరు డివిజన్లో టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యేగా పోటీ రేసులో పాశం.సునీల్ కుమార్ అని అందరికీ తెలిసిన విషయమే.ఇప్పటికే పాశం. సునీల్ కుమార్ మాజీ ఎమ్మెల్యేగా అందరితో కలిసి మెలిసి ఐక్యంగా ఉంటూ తారతమ్యం లేకుండా,ఏ పని మీద ఆయన వద్దకు వెళ్లిన అభిమానంగా పలకరించే స్వభావం ఉందని చెప్పకనే చెబుతుంటారు.అయినా పట్టు వీడని విక్రమార్కుని లా... తగ్గేదేలే అంటూ... ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్న పాశం.సునీల్ కుమార్ ని చూసి ఈసారి రాబోవు ఎన్నికల్లో పాశం.సునీల్ కుమారే ఎమ్మెల్యేగా గెలిచేటట్లుగా ఉన్నాడని ఎక్కడపడితే అక్కడ అనుకుంటున్నారు. పైన తెలిపిన విషయాలన్నిటికీ ప్రత్యక్ష సాక్ష్యం ఈ ఫోటోలే నిదర్శనం. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ సతీమణి సంధ్యా రాణి కూడా అలుపెరుగని విధంగా మహిళలతో ఇంటింటి కెళ్ళి ప్రచారంలో కరపత్రాలను అందజేస్తూ తమ భర్త అయినటువంటి సునీల్ కుమార్ ని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరుతుంది.ఇలా టిడిపి పార్టీ ఉంటే వైసీపీ పార్టీలో మాత్రం దీనికి విరుద్ధంగా ఉందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రజల్లో ఉండే మాటను క్షుణ్ణంగా పరిశీలిస్తే గూడూరు డివిజన్ వైసిపి పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా రేసులో ఉన్న మేరిగ.మురళి సభలకు,సమావేశాలకు తప్ప ప్రచారాలకు వెనకంజలో ఉన్నారని ఆ నోట...ఈ నోట చెప్తున్నారు.ఎన్నికల్లో అభ్యర్థులను ఓడించాలన్న, గెలిపించాలన్న ప్రధానంగా ఓటర్లే కారణం అని చెప్పవచ్చు. ఒకప్పట్లో ఆ ఊర్లో పెద్దలు ఏ విధంగా చెప్పితే ఆ విధంగా క ట్ట బ డి వ ని చే సే వా రు. కానీ ప్రస్తుతం రోజులు మారాయి, మనుషులు మారారు... అని అనడంలో ఆశ్చర్యం లేదు.ఈ నేపథ్యంలో మేరీగ. మురళి మండలాల్లో ఉండే పెద్ద పెద్ద,బడా బడా నాయకులతో చర్చలు తప్ప గ్రామా ల్లో ఉండే



ప్రజలను కలిసే పరిస్థితి లేదని ప్రతి చోటా ప్రజలు అనుకుంటున్నారు. ప్రస్తుతం ఓటర్ కి ఎవరు ఎన్ని చెప్పినా కూడా చివరికి ఓటరు యొక్క అంతర్గత ఆలోచనే విజయా నికి చిహ్నంగా మారుతుందని చెప్పడంలో మరొక మాట లేదని చెప్పవచ్చు.దీనిని వైసీపీ పార్టీ దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా ప్రచారంలో ముందంజలో ఉండగలిగితే వైసీపీ పార్టీ విజయానికి తిరుగుదులేదని చెప్పవచ్చని ప్రజలు అనుకుంటున్నారు. ఓటర్లను కలవకుండా నాయకులను కలిసి గెలుస్తాములే అనుకోవడం పొరపాటే.... ఓటర్ల నాడి తెలుసుకుని ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకున్న వారే గెలుపు దిశలో ప్రయాణం కొనసాగిస్తారు.లేదంటే ప్రజలు అమాయకులు కాదని నిరూపించడంలో ముందుంటారు.ఏదేమైనా ఈ సారి టీడీపీ,వైసీపీ మధ్య ఎన్నికలు పోటాపోటీగా ఉంటాయని అంటున్నారు.ఈ సారి గూడూరు నియోజకవర్గం నుండి ఏ పార్టీ ఎమ్మెల్యే గెలుపులో ఉంటారో చూడాలి మరీ....!

# వైసిపి ఆత్మీయ సమావేశాలలో బిజీ బిజీ





**గూడూరు రూరల్, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర) :**

గూడూరు మండలంలో ఎన్నికల ప్రచారానికి సంయుద్ధమైన ఎమ్మెల్సీ మురళీధర్ గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ ఎన్నికల ప్రచారానికి ఆదివారం గూడూరు మండలంలోని పలు పంచాయతీలలో ఆత్మీయ సమావేశాలలో పాల్గొని పలువురు నేతలను కలిసి వైసిపి అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా రావాలని జగనన్న కు గూడూరు నియోజకవర్గంలో నే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దీంతో పలువురు నాయకుల సలహాలు సూచనలు తీసుకొని ఎన్నికల శంకరావాన్ని పూరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తమ సాంకేతికాలను వెల్లడించారు.ఇందులో భాగంగా విందూరు చంబటి పాలెం రామలింగాపురం పగడాలపల్లి ఈదలపల్లి, మిఠాత్మకూరు, సంతదాసు పల్లి గ్రామాలలో పర్యటించి వైసిపి నాయకులను కలిశారు వైసిపి సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి సీనియర్ వైసీపీ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి గూడూరు 24 సోసైటీ మాజీ అధ్యక్షులు ఎల్లా శ్రీనివాసరెడ్డి 24 సొసైటీ అధ్యక్షులు అట్లా శ్రీనివాసులు రెడ్డి చంద్రమోహన్ సంతదాసు పల్లి సర్పంచ్ పెంచలయ్య సుందర్ రామిరెడ్డి రమణారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ధనుంజయ రెడ్డి నాగిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి దయాకర్ రెడ్డి మురళి రెడ్డి సిద్ధారెడ్డి సుబ్బానాయుడు చక్రపాణి శ్రీహరి నాయుడు వెంక రెడ్డి. నాగరాజు. తదితరులను కలిసి పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు సలహాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సంతదాసు పల్లి సర్పంచ్ పెంచలయ్య సహకారంతో 30 మంది సభ్యులను వైసీపీ పార్టీలోకి సాధనంగా ఆహ్వానించి పార్టీ కండువాలను వేసి వైసిపిలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగా మురళిధర్ మాట్లాడుతూ సమాజంలో అణిచివేతకు గురైన వర్గాలకు వైసీపీ ప్రభుత్వం ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సముచిత ప్రాధాన్యత కల్పించి సాధికారతకు పెద్దపీట వేసింది అన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నవరత్నాలు కార్యక్రమం ద్వారా అన్ని పథకాలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. పేదలందరికీ ఇల్లు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్. మహిళలకు వడ్డీ రాయితీ. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం డిజిటల్ విద్య ఆన్లైన్ క్లాసులు లను ప్రభుత్వ ప్రోత్సహించింది అన్నారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు ఉచిత వైద్యం సచివాలయాల ద్వారా వివిధ రకాల పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు సబ్సిడీ ద్వారా అందివ్వడం జరిగిందన్నారు. విద్యవిప్లవం. మహిళా సాధికారత. స్థానిక సొపరిపాలన వంటి అంశాలలో విప్లమాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగింది అన్నారు..ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తిరుపతి జిల్లా బీసీ సెల్ సెక్రటరీ బట్టా గోపి యాదవ్. మైనార్టీ నాయకులు అల్తాఫ్. ఎంపీపీ గురవయ్య. సునీల్ రెడ్డి. గూడూరు మండల వైసిపి పార్టీ అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి బాలకృష్ణ నాయుడు. రెండో వార్డ్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి. చిల్లకూరు శ్రీనివాసులు. ప్రదీప్ సోషల్ మీడియా కన్వీనర్లు దుగ్గన వినోద్ కుమార్ యాదవ్,గంపాల హేమచంద్ తదితరులు పాల్గొన్నారు.

## గురువులతో లొసుగు తెలుసుకోమన్న చిన్మయి శ్రీపాద

తన మనసులోని మాటను చెప్పడానికి వెనుకాడని డేరింగ్ క్వీన్ గా చిన్మయి పాపులరైంది. తమిళ సంగీత పరిశ్రమలో మహిళలపై వేధింపుల గురించి గొంతెత్తిన తొలి గాయనిగా చిన్మయి శ్రీపాద పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. గురువులు తమ శిష్యులతో ఎలా ప్రవర్తించాలి? చెడు నుంచి ఔత్సాహిక గాయనీమణులు ఎలా బయటపడాలి? అనే విషయాలను మీటూ ఉద్యమంలో భాగంగా చిన్మయి శ్రీపాద చాలా విషయాలను ప్రస్తావించారు. తన మనసులోని మాటను చెప్పడానికి వెనుకాడని డేరింగ్ క్వీన్ గా చిన్మయి పాపులరైంది. తమిళ నేపథ్య గాయని, డబ్బింగ్ కళాకారిణి అయిన చిన్మయి సామాజిక సమస్యల గురించి మాట్లాడే ధైర్యాన్ని ఎలా సంపాదించారు? అని ప్రశ్నించగా ఇది కోపం నుండి వచ్చింది అని చెప్పింది. గురు-శిష్య పరంపర (గురు-శిష్య సంప్రదాయం)లోని అనుబంధం గురించి ప్రశ్నించగా చిన్మయి వివరణ ఇలా ఉంది. ఇది కేవలం భారతీయుల సమస్య కాదు. ఇది ఆగ్నేయాసియా సమస్య. విప్లాష్ అనే ఈ సినిమా చూస్తే దాని గురించే మాట్లాడుతుంది అని అన్నారు. లింగం, కులం వంటి సామాజిక సమస్యల గురించి ఎప్పుడూ మాట్లాడే శ్రీపాద ఇటీవల గురు-శిష్య పరంపరను ప్రశ్నిస్తూ ఒక వీడియోను పోస్ట్ చేసిన తర్వాత అందరి దృష్టిని ఆకర్షించింది. ఒక వ్యక్తిని శిష్యురాలు చెంపదెబ్బ కొట్టిన వీడియో ప్రదర్శించాక, తన క్షమాపణ వీడియోలో ఇది ఉపాధ్యాయుడు అతని విద్యార్థి మధ్య వ్యక్తిగత విషయం అని పేర్కొనడాన్ని చిన్మయి ప్రశ్నించింది. చిన్మయి శ్రీపాద తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేసి అందులో ఇలా చెప్పింది, ఒక విషయం ఏమిటంటే, తల్లిదండ్రులు తమ ఉనికిని గురువుకు పూర్తిగా అప్పగిస్తారు. పిల్లలకు ఎలాంటి బోధన అయినా చేయండి. తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు సురక్షితమైన స్థలం లేకుండా చేయొద్దు.. వారితో మాట్లాడండి..! అని వ్యాఖ్యానించింది. ఈ వీడియోను పోస్ట్ చేయడానికి కారణాల గురించి మాట్లాడుతూ, చాలా మంది విద్యార్థులు తమ గురువుల గురించి ఉద్యమం సమయంలో వారు ఎదుర్కొన్న వేధింపుల గురించి మాట్లాడారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**